RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 384 | 24 ఆదివారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు..

# అమెరికా రావాలని ఆహ్వానం

- నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో
- భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ
- యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం



నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. వాణిజ్య, భద్రత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్ తరఫున మోదీని వైట్‌హౌస్‌కు ఆహ్వానించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత్–అమెరికా మధ్య వాణిజ్యం విషయంలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. మరోవైపు ఇరాన్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా రాయబారి ట్వీట్**

ఈ చర్చల్లో పాల్గొన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్ భేటీ అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రధాని మోదీతో సమావేశం అద్భుతంగా సాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో అమెరికా–భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఈ రంగాలు ఇరు దేశాలను పటిష్ఠం చేయడమే కాకుండా.. స్వేచ్ఛా, బహిరంగ ఇండో–పసిఫిక్ రీజియన్‌ను ముందుకు తీసుకెళతాయి. అమెరికాకు భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి" అని పోస్ట్ చేశారు.

**ఇరాన్ వివాదంపై చర్చ?**

ప్రపంచ శాంతి భద్రతలపై చర్చించినట్లు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడానికి ట్రంప్ యోచిస్తున్నారనే వార్తల నడుమ ఈ భేటీ జరిగింది. చర్చల్లో భాగంగా ఇరాన్ సంక్షోభం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని మోదీ పేర్కొన్నారు.



## గోదావరి పుష్కరాలకు

## రూ.1000 కోట్లు..

## తెలంగాణ కేబినెట్ ఆమోదం

గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సంబంధిత పనుల కోసం నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది.

కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని కేబినెట్ నిర్ణయించింది. అసోం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్ స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

## ఏఐ కాప్ రైటర్...

### యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్



పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. అనంతరం దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందని తెలిపారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. న్యాయానికి భాష అడ్డంకిగా ఉండకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్లు చెప్పారు. మొదట హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్‌లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్లు చెప్పారు.

### భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో

# సీఏల పాత్ర కీలకం

**: కేటీఆర్**



భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచించారు. సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలానుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ)ని వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. మున్ముందు పన్నులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం చాలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని మరవకూడదని సూచించారు.

## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి




- –ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం
- ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం
- సత్యవరంలో కొబ్బరిచెట్లు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు

# మోదీ ఆఫర్ ఇస్తే ఎవరూ కాదనలేరు..

### : ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు



ప్రధాని మోదీ ఆఫర్ ఇస్తే ఎవరూ కాదనలేరని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మోదీ ఓ చాన్స్ ఇచ్చారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. శనివారం ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రతిపాదన విషయంలో.. భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడొచ్చని పేర్కొన్నారు. సువేందు అధికారి, ఏక్‌నాథ్ షిండేలాగే రేవంత్‌రెడ్డికి ఆఫర్ ఇచ్చారేమో! అని వెల్లడించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాకపోవడం తమ పార్టీ తప్పేనని, ప్రజలు తమను కోరుకోలేదన్నది నిజమని స్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ అధికారంలోకి రాగలుగుతున్నా, తెలంగాణలో మాత్రం అధికారం చేరువలో కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఇందుకు స్థానిక నాయకత్వ సమస్యలే కారణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం లో పెద్ద గ్రూప్ లీడర్లు లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో వివాదంపై స్పందిస్తూ.. పార్టీలో అభిప్రాయ భేదాలు ఉంటాయని, అయితే తాను ఎవరిపై ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. బండి భగీరథ్‌పై పోక్సో కేసు వెనుక తాను ఉన్నాననే ప్రచారంపై స్పందిస్తూ.. ఆ ఊహాగానాల్లో నిజం లేదని స్పష్టంచేశారు. పోక్సో కేసు తర్వాత బండి సంజయ్‌తో తాను మాట్లాడలేదని చెప్పారు. 2019లో బండికి టికెట్ ఇవ్వాలని కోరిన వారిలో తాను మొదటి వ్యక్తిని అని, తాను రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలని కోరితే, కొత్తగా పార్టీలోకి రావడంతో కుదరదని అధిష్ఠానం తేల్చి చెప్పినట్టు ఆయన వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సగం క్యాబినెట్‌లో క్వాలిటీ కాంగ్రెస్ లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర పనిచేసేందుకు మంత్రులే ఇష్టపడటం లేదని, తెలంగాణలో వామపక్ష భావజాలం లేదని అరవింద్ అభిప్రాయపడ్డారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
24 ఆదివారం మే 2026


## ఉషోదయపు పల్లె ప్రకృతి సభ్యులకి రాష్ట్ర స్థాయి ఎక్సలెన్సీ అవార్డు, సన్మానం






హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్
మాజీ హర్యానా గవర్నర్, మాజీ మంత్రి దత్తా త్రేయ గారు, సినీ నటులు, గాయకులు మనూ గారు, వేబకటేశ్వర్లు ఐఏఎస్ చేత హైదరాబాద్ రవీంద్ర భారతి లో పురస్కారం అందుకున్నారు.వెంకటాద్రి పాలెం గ్రామంలో ఉషోదయపు పల్లె ప్రకృతి అనే సంస్థ బచ్చలకూరి వీర శేఖర్ ఫౌండర్ గా వారి బాల్య స్నేహితులు ఈ ఆరోగ్య విప్లవం సృష్టిస్తున్నారు, ఆయన ఈ వేదిక ద్వారా ఆరోగ్య స్పృహ, చైతన్యం కలిగిస్తున్నారు,ఇక్కడ తన స్నేహితుల ద్వారా పల్లె అందాలు వీక్షిస్తూ డాన్స్ మరియు యోగ, జీవన నియమాలు పాటిస్తున్నారు, దీన్ని సోషల్ మీడియా ద్వారా అనేక గ్రామాలలో ప్రేరణంగా తీసుకుని అనేక శాఖలు వెలిసాయి, ఆరోగ్య భారత నిర్మాణంలో నేటి పరిస్థితిలలో ఇది అత్యంత ఆవశ్యకం అని వక్తలు కొనియాడారు, ప్రశంసలు తెలియచేసారు, వారి గ్రామంలోని బాల్య స్నేహితులు భారీ ఎత్తున సన్మానం కార్యక్రమంలో భాగం అయినారు, వెంకటాద్రి పాలెం పేరు రాష్ట్ర వ్యాప్తంగా వినిపించేలా చేసిన వీర శేఖర్ గ్రామ యువకులు, పెద్దలు, ఉద్యోగులు అభినందనలు తెలియచేసారు.అల గే గ్రామ పెద్దలు,నాయకులు, యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఆ సభ్యులని అందరినీ ప్రశంసించారు.

## ఉప్పల్లో నూతనంగా ప్రారంభమైన స్పార్క్ డెంటల్ క్లినిక్



హైదరాబాద్ ఎస్టేట్ ఎల్బీనగర్ మే 22 : ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్లో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ ఉప్పల్ బస్ స్టాప్ కి దగ్గరలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా స్పార్క్ డెంటల్ క్లినిక్ ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా యజమానులు డాక్టర్లు సౌజన్య, ప్రీతి లు మాట్లాడుతూ పరిస్థితులకనుగుణంగా మారుతున్న ఆహార నియమాలు, జీవనశైలి మన ఆహార భద్రతపై ప్రశ్నార్థకంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుండెనొప్పి వస్తే మనకి ఏ విధంగా ఆరోగ్యానికి ప్రమాదకరమో, పన్ను నొప్పి కూడా వస్తే అదేవిధంగా బాధను కూడా అనుభవించాల్సి వస్తుందని పేర్కొన్నారు. మేము దశాబ్ద కాలంగా ఈ రంగంలో ఉన్నామని, పన్ను నొప్పికి సంబంధించి ఏ విధమైన చికిత్సను అయినా మేము అందించగలమని తెలిపారు. అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయని సేవా భావంతో నిర్వహించుకుంటున్న ఈ ఆస్పత్రులు పేదలకు గుర్తింపు సాయి సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.

## వివో ఏ ఆరవ రోజు సమ్మెలో కోళ్ల పడకల్ సర్పంచ్ చెపంగి ప్రవీణ్



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 23
మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఐకెపి వివో ఏరాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తమ హక్కులు సమస్యలు పరిష్కారం మరియు సాధనకై సంఘటిత పోరాటం సిద్ధమవుతున్న తెలంగాణ రాష్ట్ర వివో ఏ లకు మద్దతుగా కోళ్ల పడతది సర్పంచ్ చేపంగి ప్రవీణ్ కందుకూర్ సిపిఎం కార్యదర్శి బుట్టి బాలరాజ్ తమ వెన్నంటే ఉంటామని మాట ఇవ్వడం జరిగింది వివో ఏ లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలని ప్రభుత్వం వారిని గుర్తించాలని వివో ఏ అధ్యక్షురాలు కౌ లోజు పద్మ వివో ఎలా బాధను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కె పద్మ ఎన్ సునీత సీనియర్ వివోఏఎస్ ఈ విజయ జి బాల నాగేంద్ర జి లక్ష్మి కే లావణ్య మహ్మది కెప్రమీల తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాల్లో మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



హైదరాబాద్, మే 23: మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఈ ఏడాది కూడా విద్యార్థుల ప్రభంజనం కొనసాగింది. మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు మరోసారి అద్దం పడుతున్నది. ఇందులో భాగంగా జె.అభిషేక్ (590) మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. ద్వితీయ స్థానంలో కే. ప్రణమ్య, వి.సాయి శ్రీ హంసిని , ఎస్.సాయి శ్రీ (586) తృతీయ స్థానంలో జి. వైష్ణవి, పి శివమేధ (585),
ఎ.సిరి చందన, జి.గగన్ కుమార్, జీ.తనుష్ (584) మార్కులు సాధించారు. వీటితో పాటు 550 కి పైగా మార్కులు 62 మంది విద్యార్థులు, 500 కు పైగా మార్కులు 101 మంది విద్యార్థులు 101, మొత్తం 132 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మేడిపల్లి శాఖ యావరేజ్ 533 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నారాయణగూడ జోన్ ఏ.జీ.ఎం మొఘల్ నూర్ మహమ్మద్ అలీ, ఆర్.ఐ బండి వెంకట్, అకాడమిక్ కో.ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాలు భవిష్యత్తులో బలమైన పునాది అవుతాయని ఇలాగే మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై వారి తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుతూ విద్యారంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## ఏళ్లుగా ఒకేచోటే.. బదిలీల్లో పారదర్శకత ఎక్కడ?

## కలెక్టరేట్ మారినా.. ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే




( హైదరాబాద్ ఎస్టే మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 23:)
ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆడిట్ విభాగంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పారదర్శకత కోసం ఆన్లైన్ కౌన్సెలింగ్,ఆప్షన్లు ఇచ్చినప్పటికీ,అమలులో అనేక ల ో ఎ ా ల ు బయటపడుతున్నాయి.హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్,వికారాబాద్,సంగారెడ్డి జిల్లాలను చార్మినార్ జోన్‌లో కలిపి చూపించడం వివాదాస్పదంగా మారింది.ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాను ప్రత్యేక యూనిట్‌గా చూపకపోవడంపై ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.
67 పోస్టులకు గాను 61 మంది పనిచేస్తుండగా,కొంతమంది ఉద్యోగులు ఏడు నుంచి తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారు.బదిలీలు తప్పనిసరి అయినప్పటికీ, రాజకీయ మరియు ఆర్థిక ప్రభావంతో కొందరు ఉద్యోగులు తమ స్థానాలను వదలకుండా కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన ఉద్యోగులకు సరైన ఆప్షన్లు లేకపోవడం వల్ల,వారికి ముఖ్యమైన పోస్టులు కాకుండా లూప్‌లైన్ పోస్టులు కేటాయిస్తున్నట్లు సమాచారం.దీంతో న్యాయం జరగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక కలెక్టరేట్ ఖైరతాబాద్ నుంచి కొంగరకు మారినప్పటికీ,జిల్లా ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే కొనసాగుతోంది.ఇది పరిపాలనా పారదర్శకతపై సందేహాలు రేకెత్తిస్తోంది.కార్యాలయంలో పని చేస్తున్న తొమ్మిది మందిలో ముగ్గురు ఆడిటర్లు తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతుండటం గమనార్హం.
గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖల్లో ఆడిట్ తనిఖీలు సరిగా జరగడం లేదని, ఒవలం నామమాత్రపు పరిశీలనలతో నివేదికలు పంపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, కొంతమంది ఆడిటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా, బదిలీ విధానం పారదర్శకంగా అమలు కాకపోవడం, ప్రభావశక్తుల జోక్యం పెరగడం వల్ల నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు నష్టపోతుండగా, వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోంది.

రాజకీయ అండతో ఏళ్లుగా ఒకేచోటే ఉద్యోగులు
రాజకీయ నాయకుల సహకారంతో కొంతమంది జిల్లా ఉద్యోగులు ఏళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం బదిలీలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, అమలులో పారదర్శకత లోపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులకు సరైన అవకాశాలు లేకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ఈ పరిస్థితులపై అధికారులు దృష్టి సారించి, బదిలీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం...

## ముగ్గురి మృతి




గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే శనివారం తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ. రహదారి వంటి గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి.సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో భారీ ఈదురుగాలులకు తలుపులమ్మ తల్లి లోవ ఆలయ మార్గంలో కారుపై చెట్లు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు.మరోవైపు, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు ఒక గొర్రెల కాపరి మృతి చెందాడు. అచ్చంపేటలో భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయింది.

## ఖైరతాబాద్‌లో తాగునీటి సమస్యలపై ఎల్బీనగర్ శాసన సభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారితో కలిసి మన బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ గారు ఆందోళన.

జంట నగరాల్లో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం వద్ద ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో దాదాపు రెండు నెలలుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.
రోజుకు 750 ఎంజీడీల నీటి అవసరం ఉండగా కేవలం 550 ఎంజీడీలే సరఫరా చేస్తున్నారని తెలిపారు. మరోవైపు రోజుకు 12 వేల ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకోవడం, పైప్‌లైన్ ద్వారా సరైన సరఫరా లేకపోవడాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు.
ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నీటి సరఫరాను మెరుగుపర్చకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ



కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిలకడగా బంగారం, వెండి ధరలు.. ప్రధాన నగరాల్లో రేట్లు ఇలా!



గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి కాస్త ఊరట లభించినట్లయింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ఆదివారం కూడా బంగారం, వెండి ధరలు నిలకడగా ఉన్నాయి.గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం నాటికి హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద స్థిరంగా ఉంది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం 10 గ్రాముల ధర రూ.1,45,800గా కొనసాగుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,59,210 గా, 22 క్యారెట్ల ధర రూ.1,45,950గా నమోదైంది.మరోవైపు వెండి ధరల్లో కూడా ఎటువంటి మార్పు కనిపించలేదు. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కిలో వెండి ధర రూ.2,95,000 వద్ద నిలకడగా ఉంది. ఢిల్లీ, బెంగళూరులో కిలో వెండి ధర రూ.2,85,000 ఉండగా, చెన్నైలో రూ.2,95,000గా కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలోని పరిణామాలను బట్టి భవిష్యత్తులో ఈ ధరలు మారే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

24 ఆదివారం మే 2026

## జాతీయ అవార్డును సైతం తిరస్కరించిన మహోన్నతుడు వేటూరి: అయ్యన్నపాత్రుడు



తెలుగు భాషను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్న ఆవేదనతో, తనను వరించిన జాతీయ అవార్డును సైతం తిరస్కరించిన మహోన్నతుడు వేటూరి సుందరరామమూర్తి అని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సినీ గేయరచయిత వేటూరి 16వ వర్ధంతిని పురస్కరించుకుని నిన్న విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె. రామాచారికి 'వేటూరి సాహిత్య పురస్కారం' అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వేటూరి సుందరరామమూర్తిని తెలుగు జాతి ఎప్పటికీ మరచిపోదని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, వేటూరి రాసిన వేల పాటల్లో ప్రతి పాటా ఓ ఆణిముత్యమని, అన్ని రకాల పాటలు రాసి మెప్పించిన గొప్ప కవి అని ప్రశంసించారు. వేటూరి పదాలకు ఎంత మాధుర్యం ఉంటుందో .. ఆయన సతీమణి సీతామహాలక్ష్మి మాటల్లో అంత ప్రశాంతత కనిపించిందన్నారు. వేటూరికి అంతటి పేరు, ప్రజల ప్రేమ రావడం వెనుక ఆమె అందించిన అండ, ఆత్మీయత, సహనం కూడా ఒక గొప్ప కారణమని పెద్దలు చెప్పడం నిజమేనని అనిపిస్తుందన్నారు. వేటూరిని స్మరించుకోవడం కూడా ఒక అదృష్టమని, అలాంటి మహానుభావుడి జీవన ప్రయాణంలో తోడుగా నిలిచిన ఆమెను ఈ సందర్భంగా కలుసుకోవడం మరింత విలువైన క్షణంగా మిగిలిపోతుందని అన్నారు. వేటూరితో ఎవరినీ పోల్చలేమని, ఆయన ఎప్పటికీ తెలుగువారి గుండెల్లో నిలిచిపోతారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఉచితంగా ఐదు వేల మందికి సంగీతం నేర్పుతున్న డాక్టర్ రామాచారిని ఎంపీ శ్రీభరత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'మనసవీణ మధుగీతం' పేరిట వేటూరి పాటలతో సంగీత విభావరి నిర్వహించారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, కనక మహాలక్ష్మి ఆలయ ఛైర్మన్ కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు.. బాపట్ల కలెక్టర్ ఉత్తర్వులు



బాపట్ల జిల్లాకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్‌కు జారీ చేసిన షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన క్రైస్తవ మతాన్ని స్వీకరించి, పాటిస్తున్నట్లు విచారణలో నిర్ధారణ కావడంతో బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. సర్టిఫికెట్ రద్దుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఈ వివాదం పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డి చేసిన ఫిర్యాదుతో మొదలైంది. గతంలో తనపై చింతాడ ఆనంద్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడాన్ని రామిరెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. క్రైస్తవ పాస్టర్‌గా ఉన్న ఆనంద్‌కు ఎస్సీ చట్టం వర్తించదని వాదించారు. హైకోర్టు రామిరెడ్డికి అనుకూలంగా తీర్పు ఇవ్వగా, ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో 2026 మార్చి 24న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాకుండా ఇతర మతాలను స్వీకరించిన వారు షెడ్యూల్డ్ కులాల కిందకు రారని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పరిశీలన కమిటీ నివేదిక ఆధారంగా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులపై అప్పీల్ చేసుకునేందుకు చింతాడ ఆనంద్‌కు 30 రోజుల గడువు ఇచ్చారు. ఈ నిర్ణయంపై చింతాడ ఆనంద్ స్పందిస్తూ, "నేను ఎస్సీగా పుట్టాను. క్రైస్తవాన్ని విశ్వసించాను కానీ కులాన్ని మార్చుకోలేదు. ఎస్సీ హోదా కోసం పోరాటాన్ని కొనసాగిస్తాను," అని తెలిపారు. మరోవైపు ఫిర్యాదుదారుడైన అక్కల రామిరెడ్డి, "వైసీపీ ప్రభుత్వంలో నాపై అక్రమంగా అట్రాసిటీ కేసు పెట్టి వేధించారు. న్యాయపోరాటం చేసి గెలిచాను. కలెక్టర్ నిర్ణయం హర్షణీయం," అని అన్నారు.

### తమిళనాడులో ఈ నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్..

## కోటి కుటుంబాలకు సున్నా బిల్లు!



తమిళనాడులో గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని విస్తరిస్తూ తీసుకున్న నిర్ణయం వచ్చే బిల్లింగ్ సైకిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ కొత్త విధానంతో రాష్ట్రంలోని కోటికి పైగా కుటుంబాలకు విద్యుత్ బిల్లు సున్నాకు చేరనుంది. ముఖ్యమంత్రిగా సి.జోసెఫ్ విజయ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తీసుకున్న ఈ తొలి కీలక నిర్ణయం లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తుందని భావిస్తున్నారు.

ఈ పథకం అమలు కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎ‌చ్ఛీఱణజూ) తమ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తోంది. ప్రభుత్వ నూతన విధానానికి అనుగుణంగా అర్హుల గుర్తింపు, సబ్సిడీ లెక్కింపు, బిల్లుల జారీ వంటి మార్పులను సాఫ్ట్‌వేర్‌లో పొందుపరిచినట్లు టీఎన్‌పీడీసీఎల్ అకౌంట్స్ విభాగం వెల్లడించింది. క్షేత్రస్థాయి సిబ్బందికి దీనిపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన వినియోగదారులకు ఎలాంటి జాప్యం లేకుండా లబ్ధి చేకూరేలా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం రెండు నెలలకు 500 యూనిట్ల లోపు విద్యుత్ వాడే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా సరఫరా చేస్తారు. రాష్ట్రంలో మొత్తం 2.46 కోట్ల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పటివరకు 100 యూనిట్ల లోపు వాడే 67 లక్షల కుటుంబాలు సున్నా బిల్లు పొందుతున్నాయి. తాజా విస్తరణతో ఈ సంఖ్య ఏకంగా 1.2 కోట్లకు పెరగనుంది. మరో 85.83 లక్షల మంది వినియోగదారుల బిల్లులు ప్రతి రెండు నెలలకు సుమారు రూ. 235 వరకు తగ్గే అవకాశం ఉంది. అయితే, 500 యూనిట్లకు మించి వాడే 34.24 లక్షల మందికి మాత్రం పాత పద్ధతిలోనే 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం కొనసాగుతుంది. ఈ పథకం ద్వారా అయ్యే అదనపు ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. మే 10న ప్రభుత్వం ఈ ప్రకటన చేసిన వెంటనే సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ప్రక్రియను ప్రారంభించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## బిఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది టీఆర్ఎస్ పార్టీలో చేరిక

## తెలంగాణ జాగృతి

## బి సి విభాగం జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివ శంకర్.


( హైదరాబాద్ స్టేట్ మహేశ్వరం మే 23:)
తెలంగాణ రక్షణ సేన బేగరి రాజు ఎండి అన్వర్ ఖాన్,షేక్ మహమ్మద్ నూర్ భాయ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు....సామాజిక తెలంగాణ మా లక్ష్యం తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ శక్తిగా పెరిగిపోతుందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువులను మధ్యలో ఆపివేస్తున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తి విద్య ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు, బడుగు బలహీనవర్గాల పేద ప్రజల ఆరోగ్యం క్షీణిస్తే ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బులు కట్టలేక విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని అలాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో రాకూడదని ప్రతి పేదవాడికి వైద్యం ఉచితంగా ఇవ్వాలని సంకల్పంతో ఏర్పడ్డ తెలంగాణ సామాజిక తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎజెండాను చూసి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారు అన్నారు ఈ సందర్భంగా శనివారం నాడు మండల పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం వివిధ గ్రామాల నుండి నజీబ్ నగర్ గ్రామం బిఆర్ఎస్ నాగారం కృష్ణ యాదవ్, కాశీంభౌలి గ్రామం,బిజెపి సామ సాయి వర్ధన్ రెడ్డి, సజ్జన్ పల్లి గ్రామం బిఆర్ఎస్ కత్తుల నరేందర్, సరుపు కృష్ణ, ఎనికె పల్లి బిఆర్ఎస్.ఎస్ అమర్ యాదవ్, పెండ్యాల గోపాల్, మొయినాబాద్ మున్సిపాలిటీ ఎండి పాషా, శ్రీరాశీ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ దొడ్డి సాయి కుమార్ యాదవ్, ఎండి ఖాన్ సాబ్, ఎండి గౌస్, ఎండి అలీమ్, ఎండి జోహార్, షేక్ లతీఫ్, షేక్ అలీ, షేక్ అమిత్, షేక్



షరీఫ్, ఎండి ఐబ్ ఖాన్, ఎండి షఫీ ఎండి రఫీక్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు చాకలి విక్రమ్, బొక్క సురేందర్ రెడ్డి, మలని రాజు ఏనుగుల సంజీవరెడ్డి, గాండ్ల సంతోష్, ఎండి ఇనాయత్,యండి ఏయా, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

## బహదూర్ పురా టీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా రాజేష్ గైక్లాడ్


హైదరాబాద్, మే 23: టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత ఆశీస్సులతో బహదూర్ పురా టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా రాకేష్ గైక్వాడ్ (సోను భాయి) టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా సోను భాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కవితకు హృదయపూర్వక తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి చేరే వేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. బహదూర్ పురా ప్రాంత అభివృద్ధి, యువతకు ప్రోత్సాహం, మహిళా సాధికారత కోసం ప్రత్యేకంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ జెండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సోను భాయి తెలిపారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండాను బహదూర్ పురా నియోజకవర్గంలో ఎగిరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



# తిరుపతి యాత్రికులకు శుభవార్త..

## – చర్లపల్లి నుంచి రెండు కొత్త వీక్లీ రైళ్లు!

హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించే యాత్రికులకు, ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త అందించింది. తెలంగాణ నుంచి తిరుమల వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి తిరుపతి ప్రాంతానికి రెండు వేర్వేరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ నిర్ణయంతో ప్రయాణికుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. చర్లపల్లి – తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17444/17443) ఇప్పటికే ప్రత్యేక రైలుగా నడుస్తున్న సర్వీసును రైల్వే శాఖ క్రమబద్ధీకరించి, చర్లపల్లి – తిరుపతి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ప్రకటించింది. ఈ రైలు (నం. 17444) మే 29, 2026 నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4:20 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17443), మే 28, 2026 నుంచి ప్రతి గురువారం సాయంత్రం 4:30 గంటలకు తిరుపతిలో ప్రారంభమై, మరుసటి రోజు ఉదయం 8:25 గంటలకు చర్లపల్లికి వస్తుంది. చర్లపల్లి – తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17059/17060) దీంతో పాటు, చర్లపల్లి – తిరుచానూరు మధ్య మరో కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇటీవలే ప్రారంభించారు. మే 17న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు (నం. 17059) ప్రతి ఆదివారం రాత్రి 9:30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17060) ప్రతి సోమవారం సాయంత్రం 4:00 గంటలకు తిరుచానూరులో బయలుదేరి, మంగళవారం ఉదయం 8:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో రెండు ఏసీ 2–టైర్, ఏడు ఏసీ 3–టైర్, ఏడు స్లీపర్ క్లాస్, నాలుగు జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రెండు కొత్త రైలు సర్వీసులు తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు, ఇతర ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.



Train No.17443
Tirupati - Charlapalli Weekly Express
Days of service: Thursday — Journey commencing on: 28.05.2026

Train No. 17444
Charlapalli - Tirupati Weekly Express
Days of service: Friday — Journey commencing on: 29.05.2026

Detailed Timings & Stoppages

| Train No. 17443 Tirupati - Charlapalli Weekly Express | Arr / Dep | Stations | Arr / Dep | Train No. 17444 Charlapalli - Tirupati Weekly Express |
|---|---|---|---|---|
| 16:30 (Thu) | D | Tirupati | A | 07:30 (Sat) |
| 16.58/17.00 | A/D | Renigunta | A/D | 05.33/05.35 |
| 17.53/17.55 | A/D | Razampeta | A/D | 03.20/03.22 |
| 18.38/18.40 | A/D | Kadapa | A/D | 02.33/02.35 |
| 19.13/19.15 | A/D | Yerraguntla | A/D | 02:08/02.10 |
| 19.33/19.35 | A/D | Proddatur | A/D | 01:48/01.50 |
| 22.05/22.10 | A/D | Nandyal | A/D | 00.05/00.10 |
| 23:20/23:30 | A/D | Diguvametta | A/D | 22:40/22:50 |

## ప్రధాని మోదీతో రామ్మోహన్ నాయుడు కుటుంబం..

## – పనితీరుపై ప్రశంసలు

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిన్న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కుటుంబసమేతంగా భేటీ అయ్యారు. ప్రధాని అధికారిక నివాసంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ భేటీ తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగమైన, చిరస్మరణీయమైన ఘట్టమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు పనితీరును ప్రధాని మోదీ ఆయన తల్లి విజయకుమారి వద్ద ప్రశంసించారు. "చాలా మంది నాయకుల పిల్లలు సరిగా పనిచేయలేకపోతున్నారు. మీరు మాత్రం మీ కుమారుణ్ని చూసి గర్వపడాలి. చిన్న వయసులో మంత్రిపదవి వచ్చినా కష్టపడి పనిచేస్తూ.. అందరి మెప్పు పొందుతున్నారు" అని ప్రధాని అన్నారు.

ఈ భేటీలో రామ్మోహన్ నాయుడు ప్రధాని మోదీకి అరసవల్లి సూర్యనారాయణ స్వామి విగ్రహంతో పాటు, ప్రసిద్ధి చెందిన పొందూరు ఖద్దరును బహూకరించారు. ఆయన తల్లి విజయకుమారి 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమం స్ఫూర్తితో ప్రధానికి ఒక మొక్కను అందజేశారు. అనంతరం, భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, సీఎం చంద్రబాబు సందేశాన్ని ప్రధానికి రామ్మోహన్ తెలియజేశారు. దీనిపై



తేదీలను పరిశీలించి తెలియజేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు.
ఈ సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. ప్రధాని ఆప్యాయత, ఆయన వ్యక్తిత్వం తమ కుటుంబంలోని మూడు తరాల వారిని ఆకట్టుకుందని, ఇది తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
24 ఆదివారం మే 2026

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

## – హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఖఖణూ) చైర్మన్ ఇనగాల వెంకట్రావు రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారిపై అవాక్కులు, నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదని, ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యే ను ఉద్దేశపూర్వకంగా లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు. విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన, కేటీఆర్ సర్వేల్లో గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.

శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సొంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నాయిని ఉన్న భక్తి, నిబద్ధత ఎంత ఉందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. మొత్తం ఆలయ వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారని, మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు.

రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి, వాటికి



సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు

# మంటలతో మట్టిని మాడ్చొద్దు!

## - పంట అవశేషాల దహనంతో తగ్గుతున్న భూసారం,

## - పెరుగుతున్న ప్రమాదాలు,

పంట పొలాల్లో అవశేషాలను తగులబెట్టే అలవాటు రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. ఇది భూమికి బంగారంలాంటి సారాన్ని కోల్పోయేలా చేయడంతో పాటు అమాయక ప్రజల ప్రాణాలకూ ముప్పుగా పరిణమిస్తోంది. అధి కారులు హెచ్చరిస్తున్నాకొంతమంది పంట అవశేషా లను కాల్చడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల శాయంపేట మండలంలో అవశేషాల మంటల్లో ఓ రైతు ప్రాణాలు కోల్పోగా, నడికూడ మండలం రామ కృష్ణాపూర్ గ్రామ శివారులో పొగ కారణంగా ఎదురె దురుగా వాహనాలు ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. గురువారం పరకాల పట్టణంలోని గ్యాస్ గోదాం వెనకాల పంట అవశేషాలు కాల్చడం తీవ్ర ఆందోళన కలిగించింది. మంటలు గ్యాస్ గోదాం వైపు వ్యాపించకుండా పోలీసులు, స్థానికులు అప్రమ త్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు నశించి భూసారం తగ్గిపోతుం దని, వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తు న్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా యంత్రాల ద్వారా భూమిలో కలపడం, పశువుల మేతగా వినియోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై



దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొమురయ్య 5వ వర్ధంతి వేడుకలు

కురుమ కుల ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన
పెద్దకోడెపాక గ్రామ పట్నాల ఆచారం పెద్దమనిషి కొమురయ్య
5వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడమైనది.

ఈ సందర్భంగా వారి చిన్న కుమారుడు మహేందర్ తమ తండ్రి స్మారకార్థంగా గ్రామాభివృద్ధికి తోడ్పడే మహోన్నత సంకల్పంతో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 25,000/- విలువైన చెక్కును గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు అందజేయడం జరిగింది. సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చే ఇలాంటి సేవామూర్తుల ఆలోచనలు సమాజానికి స్ఫూర్తినిస్తూ, గ్రామ ప్రగతికి బాటలు వేస్తున్నాయి.

అదేవిధంగా గ్రామ సర్పంచ్ మంద దీనా ప్రభాకర్ పట్నాల ఆచారం పెద్దమనిషి కీర్తిశేషులు అన్న కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి సేవలు, ఆశయాలు, సమాజం పట్ల చూపిన అంకితభావం ఎల్లప్పుడూ మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ సందర్భంగా వారి చిన్న కుమారుడు అన్న మహేందర్ మాట్లాడుతూ "మా నాన్నగారి జ్ఞాపకార్థంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ, గ్రామాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను" అని తెలియజేయడం జరిగింది.

ఇలాంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుకు సాగడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుంది.



కార్యక్రమంలో గ్రామంలోని వార్డు సభ్యులు శివ సుమన్, రఘుపతి, గణేష్ మరియు కురుమ కుల పెద్దమనిషి అమ్మ రాజు, బీరన్న ఆలయ కమిటీ చైర్మన్ ముజిగిరి వేణు మరియు కుల పెద్దలు, గ్రామ పెద్దలు శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## – పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది,

## – పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం,

## – పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ,

## – ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని
ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడికూడా, ఆత్మకూరు,దామెర మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..58 మంది లబ్ధిదారులకు 24 లక్షల27వేల 750 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల



ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# క్యాన్సర్ వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ

## – క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు,

## – హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ వైద్య నిపుణులు వెల్లడి,



క్యాన్సర్ వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ, 'ఎంఆర్ లినాక్' (వీ= ూఱఅఱషఎ) సాంకేతికతలు సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చాయని హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ నిపుణులు తెలిపారు. హన్మకొండలో శుక్రవారం రోజున హనుమకొండ ఏదో యశోద హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ రేడియేషన్ ఆంకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ఇ. రాజేష్ గౌడ్ ఈ అత్యాధునిక చికిత్సా విధానాల వివరాలను వెల్లడించారు. 8 ఎంఎం చిన్న రంధ్రాలతోనే సర్జరీ: పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎంఎం రంధ్రాల ద్వారా 3ఐ విజన్ సాయంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చితత్వంతో చేయవచ్చు. దీనివల్ల నొప్పి, రక్తనష్టం తగ్గి రోగులు 24 గంటల్లోనే డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుంది. మహిళల, కిడ్నీ క్యాన్సర్లు, గర్భాశయ, అండాశయ క్యాన్సర్ సర్జరీలు సురక్షితంగా చేయవచ్చు. కిడ్నీ క్యాన్సర్‌లలో పూర్తి కిడ్నీని తీసేయకుండా కేవలం ట్యూమర్‌ను మాత్రమే తొలగించే వీలుంది. పర్మనెంట్ కొలోస్టమీ అవసరం లేదు: పెద్దపేగు (కోలోరెక్టల్) క్యాన్సర్లలో 'స్మార్ట్ స్టాప్లర్' టెక్నాలజీ ద్వారా రోగులకు శాశ్వత కృత్రిమ మలద్వారం (కొలోస్టమీ) అవసరం లేకుండా విజయవంతంగా చికిత్స అందిస్తున్నారు. ఎంఆర్ లినాక్ రేడియేషన్ ద్వారా దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన ఈ టెక్నాలజీలో ఎమ్మారై స్కాన్, లీనియర్ యాక్సిలేటర్ కలిసి పనిచేస్తాయి. ఇది ఆరోగ్యకరమైన కణాలకు హాని చేయకుండా, కేవలం ట్యూమర్‌పైనే మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో రేడియేషన్ ఇస్తుంది. సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. తక్కువ కాలంలోనే చికిత్సతో ప్రొస్టేట్, బ్రెయిన్, లంగ్ క్యాన్సర్లకు కొన్ని సందర్భాల్లో కేవలం 5 రోజుల్లోనే చికిత్స పూర్తవుతుంది. ఈ అత్యాధునిక సాంకేతికతలు క్యాన్సర్ రోగులకు శారీరక, మానసిక, ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తున్నాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ ప్రతినిధులు సాయి వెంకట, విజయ్ కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం నాయకుడి కుటుంబానికి నాగూర్ల పరామర్శ



హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి నాయకులు సూరావు బాపూరావు కుమారుడు ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్రావు, జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట ప్లూరల్ వ్యాధికి వరంగల్ మెడికవర్

# వైద్యుల విజయవంతమైన VATS శస్త్రచికిత్స




ఊపిరితిత్తులు మరియు ఛాతీ సంబంధిత సంక్లిష్ట వ్యాధులకు అధునాతన చికిత్సలను వరంగల్‌లోనే అందిస్తూ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు మరో విజయాన్ని నమోదు చేశారు. ఇటీవల ఒక మహిళకు అత్యాధునిక వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ (వాట్స్)ను విజయవంతంగా నిర్వహించి ఆరోగ్యవంతురాలిగా తీర్చిదిద్దారు. హైపోథైరాయిడిజం సమస్యతో బాధపడుతున్న మధ్యవయస్కురాలు మూడు నెలలుగా కుడి వైపు ఛాతి నొప్పి, అలసటతో ఆస్పత్రిని సంప్రదించారు. ప్రారంభ పరీక్షల్లో ప్లూరల్ ఎఫ్యూషన్ గుర్తించగా, సీటీ ఛెస్ట్ స్కాన్‌లో కుడి ఊపిరితిత్తి పైభాగంలో ప్లూరల్ థికెనింగ్‌తో పాటు స్వల్ప ద్రవం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. రోగి పరిస్థితిని పరిశీలించిన అనంతరం వైద్యులు వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ (వాట్స్) నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో ఊపిరితిత్తులలో తీవ్రమైన ప్లూరల్ థికెనింగ్, ఘనమైన అడ్హీషన్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అడ్హీషియోలైసిస్ చేసి, ప్లూరల్ బయాప్సీ మరియు ద్రవ నమూనాలను పరీక్షల కోసం పంపించారు. హిస్టోపాథాలజీ పరీక్షల్లో ఫారిన్ బాడీ గ్రాన్యులోమా విత్ జెయింట్ సెల్ రియాక్షన్ ఉన్నట్లు తేలింది. వైద్యుల మల్టీడిసిప్లినరీ బృందం సమగ్రంగా పరిశీలించి, రోగికి యాంటీ ట్యూబర్క్యులర్ చికిత్సతో పాటు స్టెరాయిడ్స్ ప్రారంభించింది. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. క్షయవ్యాధి కారణంగా వచ్చే ప్లూరల్ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ట్రాప్డ్ లంగ్, బ్రోంకోప్లూరల్ ఫిస్టులా, ఊపిరితిత్తుల నష్టం వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నారు. అలాగే పెద్ద శస్త్రచికిత్సల అవసరాన్ని కూడా తగ్గించవచ్చన్నారు. ఈ చికిత్సను ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. అభిజన్ ఎస్ మరియు మినిమల్లీ ఇన్వేసివ్ థొరాసిక్ & కార్డియోవాస్కులర్ సర్జన్ డా. రవి కిరణ్ ఎం విజయవంతంగా నిర్వహించారు. అధునాతన థొరాసిక్ వైద్యంలో మల్టీడిసిప్లినరీ టీమ్ విధానం ఎంతో కీలకమని వారు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం

## – మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్,



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్,
మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ కలిసి సందర్శించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న యువకులతో డిసిపి మాట్లాడి,వారి ఆరోగ్య పరిస్థితి,చికిత్స విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని గౌరవ కోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు.ఇక్కడ వారికి వైద్య చికిత్సతో పాటు మానసికంగా మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మంచిర్యాల జోన్ పరిధిలో 19 మందికి నార్కోటిక్ పరీక్షలు నిర్వహించి,పాజిటివ్ వచ్చిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు త ం లిం చి న ట్లు వెల్లడించారు.గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాగే గంజాయి సేవించే వారిని గుర్తించి వారిని ఆ అలవాటు నుంచి దూరం చేస్తే సరఫరా కూడా తగ్గే అవకాశముందని డిసిపి అన్నారు.
తల్లిదండ్రులు,పెద్దలు తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తారని, పాజిటివ్ వచ్చిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తామని తెలిపారు.అయితే చికిత్స తర్వాత కూడా మళ్లీ మత్తు పదార్థాలకు బానిసై పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.
నిపుణులైన వైద్యుల సహాయంతో మత్తు బారిన పడిన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని, డ్రగ్స్ రహిత మంచిర్యాల నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డిసిపి భాస్కర్ పిలుపునిచ్చారు.

# జిల్లాలో అక్రమ మట్టి రవాణాపై పోలీసుల కొరడా.

### – అక్రమ మట్టి రవాణాపై 19 కేసులు నమోదు, 45 వాహనాలు సీజ్.
### – అనుమతిలేని అక్రమ మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా.
### – అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించండి.
### – జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



అనుమతి లేకుండా మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈసంవత్సరం ఇప్పటివరకు అక్రమ మట్టి రవాణాకు సంబంధించి మొత్తం 19 కేసులు నమోదు చేసి, 45 వాహనాలను(27 ట్రాక్టర్లు,11 టిప్పర్స్, 07 జేసిబి లు) సీజ్ చేసినట్లు వెల్లడించారు.అక్రమ మట్టి రవాణాపై పోలీసుల వరుస దాడులు కొనసాగిస్తూ కేసులు నమోదు చేయడం, వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.
గడిచిన వారం రోజులలో జిల్లాలో అక్రమ మట్టి రవాణాపై నిర్వహించిన డ్రైవ్ వివరాలు.
- .తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు.
- .వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.
- .బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.
- .రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 టిప్పర్లు, 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు.
- .వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# వరంగల్ కు కేంద్రం భారీ నిధులు

### – అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ. 4,674 కోట్ల మురుగునీటి ప్రాజెక్టుకు ఆమోదం,



వరంగల్ నగర అభివృద్ధికికేంద్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహం అందించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (ఖజఖీ) కింద గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ) పరిధిలో భూగర్భ ము రుగునీటి పారుదల వ్యవస్థ ఆధునికీకరణకు రూ. 4,674.6 కోట్ల ప్రాజెక్టును నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదించింది అని,ఈ విషయంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. వరంగల్-హనుమకొండ-కాజీపేట త్రినగరాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.1,168.65 కోట్ల గ్రాంటును నేరుగా అందించనుండగా, జర్మన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఖటఔ) ద్వారా రూ.2,337.30 కోట్ల రుణ సదుపాయం కూడా ఖరారైనట్లు వెల్లడించారు. తెలంగాణకు మొత్తం మూడు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్రం రూ. 5,681 కోట్లను మంజూరు చేసింది. వాటిలో వరంగల్ మురుగునీటి వ్యవస్థ ఆధునికీకరణకు రూ. 4,674 కోట్లు, కరీంనగర్లో మోడల్ రోడ్లు మరియు మౌలిక సదుపాయాలకు రూ.840 కోట్లు, ఖమ్మం-వరంగల్-కరీంనగర్ కారిడార్ అభివృద్ధి కి రూ. 166 కోట్లు కేటాయించబడినట్లు తెలిపారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా వరంగల్ అభివృద్ధికి కేంద్రం వందల కోట్లు కేటాయించిందని, ఇప్పుడు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా మరింత పెద్ద ఎత్తున నిధులు రావడం నగర భవిష్యత్తుకు మేలు చేస్తుందని గంట రవికుమార్ పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధికి అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్కు బీజేపీ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు.

# సుస్థిర పద్ధతుల ప్రాధాన్య తపై రైతులకు అవగాహన



శాయంపేట మండలం జోగం పల్లి గ్రామంలో వ్యవసాయం లో సుస్థిర పద్ధతుల ప్రాధా న్యంపై రైతులకు అవగాహన కోసం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సమావేశానికి వ్యవసా య కళాశాల, వరంగల్ కు చెందిన డా. విద్యాధర్, ప్రొఫె సర్, డా. సిద్ధార్థనాయక్, టీచింగ్ అసోసియేట్ రైతుల ను ఉద్దేశించి ప్రసంగించారు. వరి పంటకోత అనంతరం పంట అవశేషాలను తగుల బెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుం డా నేలలో ఉండే ఉపయో గకర సూక్ష్మజీవులు నశించి, భూసారం తగ్గిపోతుందని వివరించారు. కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గ్లోబల్ వార్మింగ్ తీవ్ర త పెరుగుతుంది. పంట అవ శేషాల దహనం వల్ల వెలువడే పొగ వాతావరణంలో సూక్ష్మ ధూళికణాల స్థాయిని పెంచి గాలి నాణ్యతను దెబ్బతీస్తుం దని శాస్త్రవేత్తలు వివరించారు. ముఖ్యంగా చిన్నపిల్ల లు, వృద్ధులు, శ్వాసకోశ సం బంధిత సమస్యలు ఉన్నవా రిపై ఈ ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ పొగ కారణంగా ఆస్థమా, దగ్గు, కంటి మంటలు, అలర్జీ లు మరియు ఊపిరితిత్తుల వ్యాధులు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. రోడ్లపై పొగమంచు వాతావర ణం ఏర్పడి ప్రమాదాలకు దారితీసే అవకాశం కూడా ఉంటుందని సూచించారు. పంట అవశేషాలను కాల్చ కుండా వాటిని భూమిలో కలపడం ద్వారా సేంద్రియ కార్బన్ శాతం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుంద ని శాస్త్రవేత్తలు సూచించారు. వరి అవశేషాలను మల్చింగ్, కంపోస్టింగ్, వర్మీకంపోస్టు తయారీ,పశువుల మేతగా వినియోగించడం వంటి శాస్త్రీయ పద్ధతులను రైతులు అనుసరించాలని తెలిపారు. ఈ విధానాలు ఉత్పాదకత పెంపుతో పాటు సాగు వ్యయా లను కూడా తగ్గించడంతో పాటు, వాతావరణ మార్పుల ప్రభావం రోజురోజుకూ పెరుగు తున్న నేపథ్యంలో రైతులు పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించడం అత్యంత అవసరమని శాస్త్ర వేత్తలు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, అవశేషాల సమర్థ వినియోగం సుస్థిర వ్యవసాయ విధానాల అమ లు ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వ్యవసా యాన్ని అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు ఏఓ ప్రియదర్శిని, ఏఈఓ అన్వేష్ గ్రామవాలంటీర్లు ప్రణయ్, నాగరాజు, సర్పంచ్ ప్రభాకర్ రావు విద్యార్థులు రూపిక, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ ల్లో 15,982 ఖాళీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్!



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులైన మహిళలకు త్వరలో తీపి కబురు చెప్పనుంది.అంగన్ వాడీ కేంద్రాల్లో భారీ స్థాయిలో 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తుంది.ఈ ఏడాది లోగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టు ల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అంగన్‌వాడీలలో కొంతమందికి ప్రమో షన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు.ఈ మేరకు 2025-2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుంటున్నారు.2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణన లోకి తీసుకున్నారు.కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు.వీటిలో హెల్పర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేస్తున్నారు.వీరిలో టీచర్లు,వర్కర్లు ఉన్నారు.. అంగన్‌వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి.

# ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్ఎచ్ జట్టుకు అగ్నిపరీక్ష!




ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరుకోవ డంతో క్రికెట్ అభిమా నుల్లో నరాల తెగే ఉత్కంఠ నెలకొంది.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నంబర్ వన్ స్థానంలో కూర్చున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూ రు ప్లేఆఫ్స్ రేసులో తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకోవాలని చూస్తోంది.అయితే,ఎస్ ఆర్ హెచ్ టాప్ 2 పొజిషన్ పై కన్నేసింది.రాయల్ చాలెంజర్స్ బెంగళూ రు,18 పాయింట్స్,+1.1065 నెట్ రన్ రేట్ తో ప్రస్తుతం అగ్రస్థానంలో ఉంది.. ఇక సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు 16 పాయింట్స్,+0.083 నెట్ రన్ రేట్ తో మూ డో స్థానంలో ఉంది.నేడు ఉప్పల్ స్టేడియం లో సన్రైజర్స్ హైదరా బాద్ జట్టు భారీ స్కోరు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.ఒకవేళ ఆర్సిబి పై తక్కువ స్కోరుతో గెలిస్తే మూడో స్థానం తోనే సరి పెట్టుకోవా ల్సి ఉంటుంది..అయితే ప్రస్తుతం హైదరాబాద్ జట్టుకు ప్రతి మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది.రజత్ పాటిదార్ సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూ రు ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచింది. ఇప్పటి వరకు ఆడిన 13 మ్యాచ్‌లలో 9 విజయాలు,కేవలం 4 ఓటములతో 18 పాయింట్లు సాధించింది.

# ప్రేమ పేరుతో మోసం.. నిందితుడు అరెస్ట్




ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన అభియోగంపై నిందితుడిని అరెస్ట్ చేసినట్లు శాయంపేట సీఐ సుధాకర్రెడ్డి తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిని ఆత్మకూరు మండలం పెంచికలపేటకు చెందిన దుగ్యాల నాని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని కొన్నేళ్లుగా నమ్మిస్తూ వచ్చాడు. ఇదిలా ఉండగా, సదరు యువతి గడ్డి నివారణకు వాడే మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ప్రస్తుతం హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. తన కూతురు ఆత్మహత్యకు యత్నించడానికి దుగ్యాల నానియే కారణమని, యువతి తండ్రి శాయంపేట పీఎస్లో ఫిర్యాదు చేశాడు. ఎస్. ఐ జి. పరమేశ్వర్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి.. రిమాండ్కు తరలించినట్లు సీఐ సుధాకర్రెడ్డి తెలిపారు.

# మీడియా పాయింట్ ప్రతినిధులను సన్మానించిన సీఐ




హసన్ పర్తి మండలంలో పని చేస్తున్న పత్రిక మిత్రులు ఏర్పాటు చేసుకున్న మీడియా పాయింట్ కమిటీ ప్రతినిధుల ను శుక్రవారం స్థానిక సీఐ మహేందర్, కాకతీయ యూనివర్సిటీ సిఐ రవికుమా ర్ లు వారి వారి స్టేషన్లలో సన్మానించారు. మీడియా పాయింట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐలు మా ట్లాడుతూ..... దిగజారుతున్న పత్రిక విలువల్ని కాపాడుకోవాలని, కలం ఎప్పుడు న్యాయం వైపు పని చేయాలని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా మీడియా పాయింట్ మిత్రులు మంచి పేరును సం పాదించుకోవాలని వారు సూచించారు. అనంతరం మీడియా పాయింట్ ప్రతి నిధులుహసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్ ను కలిసి మిఠాయి అందించారు. అధికారులను కలిసినవారిలో మీడియా పాయింట్ అధ్యక్షు లు ఎలకరాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజకుమార్, సహాయ కార్యదర్శి గొల్లె రవీందర్, కమిటీ సభ్యులు జక్కుల విజయ్, రామంచ మధుకర్, ఎండి వాజిద్ లు ఉన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
24 ఆదివారం మే 2026

# 'బాహుబలి' బడ్జెట్ గురించి తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

ఒకప్పుడు టాప్ స్టార్ హీరోల సరసన నటిస్తూ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ అగ్ర తారగా ఒక వెలుగు వెలిగింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయితే, ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌కు కాస్త దూరమై, బాలీవుడ్‌లోనే వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. తాజాగా తమన్నా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన 'బాహుబలి' చిత్రం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

తమన్నా తన ఇంటర్వ్యూలో బాహుబలి బడ్జెట్, ట్రేడ్ రిస్క్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. "నేటి పరిస్థితులను బట్టి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే బాహుబలి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమైనదిగా అనిపిస్తోంది. కానీ ఆ సినిమా తీస్తున్న సమయంలో ట్రేడ్ లెక్కలు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కేవలం ఒక ప్రాంతీయ భాషకు సంబంధించిన సినిమా కోసం ఆ రోజుల్లోనే రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధారణమైన విషయం కాదు. అప్పటి మార్కెట్ పరిస్థితులను బట్టి వ్యాపార పరంగా చూస్తే.. అది ఫ్లాప్‌కు దారితీసే అత్యంత ప్రమాదకరమైన మార్గం లాగా అనిపించింది. కానీ ఆ రోజుల్లో రాజమౌళి తన విజన్‌ను నమ్మారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఆ చిత్రాన్ని తెరకెక్కించారు కాబట్టే, అంతటి అద్భుతమైన గ్లోబల్ విజయాన్ని సాధించింది. లేదంటే చాలా పెద్ద సమస్యలు ఎదురయ్యేవి" అని తమన్నా జక్కన్న విజన్‌ను కొనియాడింది.



# కంప్లీట్ కొత్త కాన్సెప్ట్ తో సత్యదేవ్.. ఈసారి హిట్ ట్రాక్ ఎక్కేస్తారా?




టాలీవుడ్ లో విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సత్యదేవ్ మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి కమర్షియల్ ఫార్ములాకు పరిమితం కాకుండా.. కథలో కొత్తదనం ఉంటే చాలు రిస్క్ తీసుకునే హీరోగా సత్యదేవ్ పేరు సంపాదించుకున్నారు. ఇప్పుడు అదే జోనర్ లో మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి సమవర్తి అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఫిక్స్ చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ప్రస్తుతం ఆ పోస్టర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆరంభం సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ నాగ్ ఆ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ తెలిపిన వివరాల ప్రకారం ఇది సాధారణ యాక్షన్ సినిమా కాదు. ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఆ మూవీ.. ప్రకృతి, అడవులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను యాక్షన్ డ్రామాతో కలిపి చూపించనుంది. ప్రస్తుతం సమాజంలో చెట్ల నరికివేత, అడవుల నాశనం, మూగజీవుల జీవన సమస్యలు వంటి విషయాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్న వేళ.. అలాంటి బ్యాక్ డ్రాప్ తో సినిమా రావడం ఆసక్తికరంగా మారింది. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే.. సత్యదేవ్ పూర్తిగా కొత్త అవతార్ లో కనిపిస్తున్నారు. చుట్టూ కత్తులు, గొడ్డళ్లు పట్టుకున్న వ్యక్తులు ఉండగా.. చెవిలో హెడ్‌ఫోన్స్, నోట్లో బీడీతో చాలా కూల్ గా కనిపించిన ఆయన లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. సాధారణంగా సత్యదేవ్ ను సీరియస్, ఎమోషనల్ పాత్రల్లో ఎక్కువగా చూసిన ప్రేక్షకులకు.. సమవర్తి మూవీ మాస్ యాక్షన్ టచ్ కొత్త అనుభూతిని ఇవ్వనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ముఖ్యంగా పోస్టర్ లో కనిపించిన ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్ చూస్తే.. ఈసారి పూర్తి స్థాయి యాక్షన్ మోడ్ లో కనిపించబోతున్నారని అర్థమవుతోంది. అయితే సమవర్తి అనే టైటిల్ కూ ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల్లో యమధర్మరాజును సమవర్తి అని పిలుస్తారు. అంటే ఎవరికీ పక్షపాతం లేకుండా సమానంగా తీర్పు చెప్పేవాడు అనే భావన. అదే థీమ్ ను సినిమాలోనూ ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. కథలో హీరో పాత్ర న్యాయం కోసం పోరాడే విధంగా ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది.సినిమాను రుద్ర పిక్చర్స్, పంచభూత క్రియేషన్స్ బ్యానర్లపై శశిధర్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి నిర్మిస్తున్నారు. రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతాన్ని సింజిత్ ఎర్రమల్లి అందిస్తున్నారు. ఇప్పటికే సూపర్ స్టార్ మహేష్ బాబు నిర్మాణంలో తెరకెక్కుతున్న రావు బహదూర్ సినిమాపై మంచి అంచనాలు ఉండగా.. ఇప్పుడు సమవర్తితో సత్యదేవ్ మరోసారి తన వైవిధ్యాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే సత్యదేవ్ కు గతంలో ప్రశంసలు వచ్చినా.. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు మాత్రం దక్కలేదు. దీంతో ఈసారి కొత్త కాన్సెప్ట్, మాస్ యాక్షన్, పర్యావరణ అంశాలు కలిసి ఆయనకు సరైన కమర్షియల్ హిట్ తీసుకువస్తాయా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# దేవుడు చనిపోతే ఎలా?..

## అందుకే మైఖేల్ జాక్సన్‌ను ద్వేషిస్తున్నా: రామ్ గోపాల్ వర్మ

విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, పాప్ సామ్రాట్ మైఖేల్ జాక్సన్‌కు భావోద్వేగభరిత నివాళి అర్పించారు. ఇటీవల మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. జాక్సన్ మరణించి, తను కూడా ఒక సాధారణ మనిషే అని నిరూపించుకున్నందుకు అతడిని ద్వేషిస్తున్నానంటూ తనదైన శైలిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా తనను 2009 జూన్ 25 నాటి భయంకరమైన రోజులోకి తీసుకెళ్లిందని, అందుకే ఆ సినిమాను కూడా ద్వేషిస్తున్నానని వర్మ పేర్కొన్నారు. "ఆ రోజు ఉదయం నిద్రలేవగానే టీవీ స్క్రీన్‌పై 'మైఖేల్ జాక్సన్ ఈజ్ డెడ్' అనే అక్షరాలు కనిపించాయి. చాలా సేపటి వరకు అదొక పీడకల అనుకున్నాను. కానీ, ఏ ఛానల్ మార్చినా అదే వార్త. అసాధ్యం సుసాధ్యమైందని అప్పుడు అర్థమైంది" అంటూ జాక్సన్ మరణవార్త తనను ఎంతగా కలచివేసిందో వర్మ వివరించారు. ఈ సందర్భంగా 1984లో విజయవాడలోని తన ఇంజనీరింగ్ రోజుల నాటి జ్ఞాపకాలను వర్మ గుర్తుచేసుకున్నారు. "ఒక స్నేహితుడు నన్ను బలవంతంగా ఓ పాత వీడియో పార్లర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ 'థ్రిల్లర్' వీడియో చూశాను. అది నా కడుపులో గుద్దినట్టు అనిపించింది. అదొక పాట కాదు, డ్యాన్స్ కాదు...




అదొక దాడి. నా కళ్లకు అప్పటివరకు అలవాటైన సాధారణ ప్రపంచాన్ని అది బద్దలుకొట్టింది. ఆ ప్రొడక్షన్, కొరియోగ్రఫీ, ముఖ్యంగా ఆ తుపానుకు కేంద్రమైన జాక్సన్‌ను చూసి ఆశ్చర్యపోయాను. అతడు మనిషిలా కదలలేదు. ఒక మానవాతీత శక్తిలా తెరపై తేలియాడాడు. అతడు దేవుడో లేక దేవుడు సృష్టించిన అద్భుతమో అనిపించింది" అని వర్మ అభివర్ణించారు. 'బిల్లీ జీన్', 'స్మూత్ క్రిమినల్', 'బ్లాక్ ఆర్ వైట్' వంటి జాక్సన్ వీడియోలు తన సినిమా దర్శకత్వానికి, ముఖ్యంగా పాటల చిత్రీకరణకు ఒక బెంచ్‌మార్క్‌గా నిలిచాయని ఆర్జీవీ తెలిపారు. తన కెరీర్‌లో ప్రతి పాట చిత్రీకరణ చర్చలో జాక్సన్ వీడియోల ప్రస్తావన వచ్చేదని గుర్తుచేసుకున్నారు. జాక్సన్ చుట్టూ అల్లుకున్న వివాదాలను తాను ఎప్పుడూ పట్టించుకోలేదని, ఎందుకంటే అతను తన కళ ద్వారా ఆత్మకు అందించిన అనుభూతి ముందు అవన్నీ చాలా చిన్నవని వర్మ అన్నారు. "అలాంటి దేవుడి లాంటి వ్యక్తి, అందరిలాగే మరణించడం ద్వారా నన్ను మోసం చేశాడు. నా కలను పగలగొట్టాడు. అందుకే అతడిని ద్వేషిస్తున్నాను. నువ్వు ఎక్కడున్నా గెలాక్సీల మధ్య మూన్‌వాక్ చేస్తూనే ఉంటావని నాకు తెలుసు. విజయవాడ వీడియో పార్లర్‌లో నువ్వు నాకిచ్చిన ఆ అనుభూతి నేను చనిపోయేవరకు నాతోనే ఉంటుంది" అంటూ వర్మ తన పోస్ట్‌ను ముగించారు.

## చిరంజీవి అభిమానులకు దర్శకుడు బాబీ లేఖ



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న 158వ చిత్రం గురువారం హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అనంతరం దర్శకుడు బాబీ, మెగా అభిమానులను ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక భావోద్వేగపూరిత లేఖను విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ విజయం అందిస్తానని, ఇదే తన హామీ అని ఆయన భరోసా ఇచ్చారు.



Dear Co-fans,

The love and energy you showed
today was overwhelming.
I felt every cheer,
every smile and every emotion behind it.

And with that comes responsibility.

Let me tell you,
#MEGA158 is being made with one clear intention.
To make a film that truly deserves not just
THE MEGASTAR we celebrate but also
THE GREAT ACTOR generations admire.

For the VINTAGE fans.
For the NEW-AGE audience.
Get ready for HIS RAMPAGE.

- Bobby Kolli

ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. మెగా బ్రదర్ నాగబాబు కూడా ఈ వేడుకలో సందడి చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బాబీ తన ఎక్స్ ఖాతాలో అభిమానులకు సందేశమిచ్చారు. "డియర్ సహ అభిమానులారా" అంటూ పోస్ట్ మొదలుపెట్టిన బాబీ, తాను కూడా చిరంజీవికి వీరాభిమానినేనని స్పష్టం చేశారు. "ఈ రోజు మీరు చూపిన ప్రేమ, ఉత్సాహం నన్ను కదిలించింది. దాంతో పాటే నాపై బాధ్యత కూడా పెరిగింది" అని పేర్కొన్నారు."మనం ఆరాధించే మెగాస్టార్‌ను, తరతరాలుగా మెచ్చుకునే గొప్ప నటుడిని గౌరవించేలా ఒక మంచి సినిమా తీయాలన్నదే మా ఉద్దేశం. పాత తరం అభిమానులను, కొత్త తరం ప్రేక్షకులను మెప్పించేలా ఈ చిత్రం ఉంటుంది. మెగా రాంపేజ్‌కు సిద్ధంగా ఉండండి" అని బాబీ తన లేఖలో హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఒక్క లుక్ తో మాయ చేస్తున్నయానిమల్ బ్యూటీ!

యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం.

డ్రెస్సింగ్ స్టైల్ అదిరిపోయిందిగా:


ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది.

మొక్కలతో ట్విన్నింగ్:

బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్విన్నింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన జ్యువెలరీ:


ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది.ఇక పీచ్ టోన్ మేకప్, లైట్



పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది.

క్రేజీ సినిమాలతో దూసుకుపోతోంది:

ప్రస్తుతం త్రిప్తి కెరీర్ ఫుల్ జోష్‌లో సాగుతోంది. రీసెంట్‌గా 'ధడక్ 2', షాహిద్ కపూర్‌తో 'ఓ రోమియో' సినిమాలతో మెప్పించిన ఈ బ్యూటీ.. త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. ఇక మాధురీ దీక్షిత్‌తో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మా బెహన్' జూన్ 4 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక తెలుగులో రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా



కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది.గ్లామర్ షో మాత్రమే కాదు.. ఇలా పద్ధతిగా, సింపుల్‌గా సాంప్రదాయ లుక్‌లో కనిపించినా త్రిప్తి దిమ్రి లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోవాల్సిందే. తన న్యాచురల్ బ్యూటీతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ఈ 'యానిమల్' బ్యూటీ, రాబోయే రోజుల్లో 'స్పిరిట్' మూవీతో టాలీవుడ్‌ను కూడా ఒక ఊపు ఊపడం ఖాయంగా కనిపిస్తోంది.